ఆత్మ గౌరవ సభకు తరలిన గోసంగి నాయకులు

నవతెలంగాణ-బోధన్



హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఎస్సీ ఉప కులాల ఆత్మగౌరవ మహాసభ సందర్భంగా బుధవారం సాలూర మండల గోసంగి సోదరులు హైదరాబాద్‌లో జరిగే సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ.. గోసంగీలకు డబుల్ బెడ్ రూం పథకంలో, దళితబంధు పథకంలో సమాన ప్రాతినిధ్యం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ తరలిన వారిలో అభిషేక్ గిరి, రాజేందర్ గిరి, వికాస్ గిరి తదితరులున్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

1

గురువారం అక్టోబర్ 05, 2023 www.navatelangana.com

ఏకగ్రీవంగా ముదిరాజ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పిట్లం



ముదిరాజ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు బుగుడాల నవీన్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 25 గ్రామాల ముదిరాజ్ సంఘం సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యక్షులుగా మార్గం పండరి, కార్యదర్శిగా మర్గం అశోక్, కోశాధికారిగా గాండ్ల రాములును ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

తక్కువ జీతం.. ఎక్కువ పని

తపాలా ఉద్యోగుల ఆవేదన.. పలుచోట్ల ఒక్కరోజు సమ్మె

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఆర్మూర్ : తక్కువ జీతంతో ఎక్కువ పనులు నిర్వహిస్తున్నామని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి అన్నారు. హెడ్ పోస్టాఫీస్ వద్ద ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం తపాల శాఖలో విధులు నిర్వహిస్తున్న బీపీఎంలు, ఏబీపీఎంలు తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని కోరుతూ ఒక రోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానంగా తక్కువ జీతంతో ఎక్కువ పనులు నిర్వహిస్తున్న తమకు కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ పరిమితమైన జీతాన్ని ఇస్తూ వెట్టి చాకిరి చేయించుకుంటుందని అన్నారు. ఉత్తరాల బట్వాడా, స్కీములపై అవగాహన కొరకు ప్రజల్లో ఉంటూ నిరంతరం సేవలందిస్తున్నామని, ప్రభుత్వం పెడుతున్న టార్గెట్లను పూర్తిచేస్తూ అనేకమైన సేవింగ్ ఖాతాలను ఓపెన్ చేయిస్తున్న తమకు ఎలాంటి ప్రయోజనం లేదని వాపోయారు. 40 ఏండ్లు సర్వీస్ పొందిన వారు కూడా రూ.20వేల వేతనం కంటే ఎక్కువ తీసుకోవడం లేదని అన్నారు. బీపీఎం, ఏబీపీఎం పోస్టులను రెగ్యులర్ చేస్తూ 180 వరకు పెయిడ్ లీవులు జమ చేసుకొని రిటైర్మెంట్ సమయంలో ఇచ్చే సదుపాయం కల్పించాలని అన్నారు. రిటైర్మెంట్ తర్వాత ఫ్యామిలీ పెన్షన్ బేసిక్‌లో సగం వచ్చేట్లు ఏర్పాటు చేయాలని, 6,12,24,36 సర్వీస్ లో ఉన్నవారికి అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ప్రతి సంవత్సరం ఒక అదనపు ఇంక్రిమెంటు ఇవ్వాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పీఆర్సీ వర్తింపజేయాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర నాయకులు లింబాగౌడ్, సబ్ పోస్టాఫీస్ పరిధిలోని బీపీఎంలు,ఏబీపీఎంలు పాల్గొన్నారు.



ఆర్మూర్ : సమ్మెలో పాల్గొన్న బీపీఎంలు



ధర్పల్లిలో..



లింగంపేట్‌లో..

చాలీ చాలని వేతనాలతో బతికేదెలా?..

ధర్పల్లి : అనేక సంవత్సరాలుగా చాలి చాలని వేతనాలతో బతికేదెలా అంటూ బుధవారం మండలంలోని తపాలా ఉద్యోగులు ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్పల్లి సబ్ ఆఫీస్ వద్ద బిపిఎంలు, ఏబిపిఎంలు ఒకరోజు సమ్మె నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టి చాకిరి చేయించు కుంటుందన్నారు. బీపీఎంలు ఏబిపిఎంలు నాలుగు గంటలు కాదు 8 గంటలు విధులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తపాలా శాఖ పెడుతున్న టార్గెట్లను పూర్తిచేస్తూ వివిధ రకాల సేవింగ్ ఖాతాలను ఓపెన్ చేస్తూ ప్రజలతో మమేకమై తపాలా శాఖ అభివద్ధికి కషి చేస్తున్నామని తెలిపారు. నాలుగేళ్ల సర్వీస్ పొందిన వారు కూడా కనీస వేతనం తీసుకోవడం లేదన్నారు. బిపిఎం ఎబిపిఎం పోస్టులను రెగ్యులర్ చేస్తూ సివిల్ సర్వీసు హెూదా కల్పించాలని డిమాండ్ చేశారు. 12,24,36 ఏళ్ల సర్వీస్ లో ఉన్నవారికి ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ప్రతి సంవత్సరానికి ఒక ఇంక్రిమెంటు ఇవ్వాలనివారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. 8 గంటల పని కల్పించి, గ్రాట్యుటి 5 లక్షలకు పెంచాలని కోరారు.

లింగంపేట్ : గ్రామీణ ప్రాంతంలోని తపాల శాఖలో పనిచేస్తున్న బిపిఎంలకు ఎనిమిది గంటల పనితో పాటు పెన్షన్‌తో సహా అన్నీ ప్రయోజనాలు మంజూరు చేయాలని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ ఆదేశానుసారం బుధవారం మండల కేంద్రంలోని తపాలా శాఖ కార్యాలయం ముందు బిపిఎంలు కూర్చుని ఒకరోజు సమ్మె చేశారు. ఈ సందర్భంగా బిపిఎం యూనియన్ నాయకుడు లింగం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం బిపిఎంల సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. సీనియర్ జిడిఎస్ ఉద్యోగులకు సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థికంగా ఉన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి బీపీఎంకు ఐదు లక్షల బీమా కల్పించాలని అదేవిధంగా ఐదు లక్షల గ్రాట్యూటీ పెంచాలన్నారు. పెయిన్ లీవ్‌ను 180 రోజులు వరకు దాచుకొని నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫారసు చేసిన వాటిని అమలు చేయాలన్నారు. టార్గెట్ వేల రూపంలో జిడిఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని రకాల వేధింపులను ఆపాలని వారి డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ లోపు సమస్యలను పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. కాగా ఉదయం నుంచి సాయంత్రం 4వరకు సమ్మె చేశారు. కార్యక్రమంలో తపాల శాఖ సిబ్బంది లింగం, వినోద్, నితీన్‌రెడ్డి, రోషన్, మారుతి, ఆశయ్య మనూష, వర్ష రమ్య, మంజుల పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం

- సర్పంచ్ అనిత ఇరువంత్ దేశముఖ్

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని గోజేగావ్ గ్రామస్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతుషిండే రూ.5.30 కోట్ల నిధులు మంజూరు చేయించి బుధవారం అభివృద్ధి పనులకు గాను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని సర్పంచ్ అనిత ఇరవంత్ దేశ్‌ముఖ్ తెలిపారు. తమ గ్రామానికి అత్యవసరమైన లెండి వాగుపైన హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం, అలాగే గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం పనులు అతి ముఖ్యమైనదిగా ఉండటంతో ఎమ్మెల్యే హనుమంతుషిండే గ్రామ ప్రజల సమస్యలకు కల్పించుకొని బ్రిడ్జి నిర్మాణానికి రూ.3 కోట్ల 60 లక్షల రూపాయలు, అలాగే సోనాల రోడ్డు నుంచి లెండి వాగు వరకు బీటి రోడ్డు నిర్మాణానికి రూ.54లక్షలు, గోజేగావ్ గ్రామం నుంచి మహారాష్ట్ర సరిహద్దు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.కోటి నలభై లక్షల రూపాయలు ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు గ్రామప్రజల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆయన కృషికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని సర్పంచ్ పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ముత్యంపేట ముదిరాజ్ సంఘం సభ్యులు



కాంగ్రెస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం సభ్యులు

నవతెలంగాణ-దోమకొండ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తామని మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. దోమకొండ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు షబ్బీర్ అలీ సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో అతి ఎక్కువ జనాభా ఉన్న ముదిరాజ్ జాతి వారికి బీఆర్ఎస్ పార్టీలో ఒక ఎమ్మెల్యేగా సీట్లను సీఎం కేసీఆర్ కేటాయించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎల్లప్పుడూ పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికులుగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, యువజన మండల నాయకులు శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా నేడు పలు ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-బిచ్కుంద

జుక్కల్ శాసనసభ్యులు అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ హనుమంత్ షిండే చేతుల మీదుగా బిచ్కుంద మండలంలోని గోపన్‌పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామపంచాయతీ కార్యాలయం, 11 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న ఎస్సీ కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవంతో పాటు ఐదు లక్షల నిధులతో నిర్మిస్తున్న బీసీ కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేయనున్నట్లు ఎంపీపీ అశోక్ పటేల్ తెలిపారు. అనంతరం యువకులకు క్రికెట్, వాలీబాల్, టీషర్ట్స్ తదితర క్రీడా సామగ్రిని ఎమ్మెల్యే చేతుల మీదుగా మండల కేంద్రంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయాగ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఎంపీపీ కోరారు.

మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

- అందుకే ఉచిత చేప పిల్లలు పంపిణీ
- జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి

నవతెలంగాణ-లింగంపేట్

మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగేందుకే తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేస్తుందని లింగంపేట్ జడ్పిటిసి సభ్యురాలు ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ముందు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి, జెడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్‌రెడ్డి, ఎంపీపీ గరీబునిసా నయీం, సర్పంచ్ బొల్లు లావణ్య, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్దారెడ్డి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాల పరిధిలో 13 సొసైటీల పరిధిలో 60 చెరువులు ఉన్నాయన్నారు. ఇందులో 16 లక్షల 68000 చేప పిల్లలను మత్స్య సహకార సొసైటీ అధ్యక్షులకు, మత్స్యకారులకు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు మత్స్యకారులైన గంగపుత్రులు, ముదిరాజ్‌లను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో కుల వృత్తులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న గంగపుత్రులకు, ముదిరాజులకు ఉచితంగా చేప పిల్లలు అందజేసి ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే చేపలు రవాణా సౌకర్యం, ద్విచక్ర వాహనాలు సబ్సిడీపై అదేవిధంగా రవాణా సౌకర్యం పెద్ద వాహనాలను అందిస్తున్నామన్నారు. బీమా సౌకర్యాన్ని ప్రతి మత్స్యకారునికి కల్పిస్తున్నామన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

కార్యక్రమంలో ఎంపీటీసీ సెమినిషా, ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నరహరి, తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు సాయికుమార్, లింగంపేట్ మత్స్య సహకార సొసైటీ అధ్యక్షులు బెస్త సాయిలు, లింగంపేట్ శబరి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజారాం బాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పతీయుద్దీన్, మత్స్యశాఖ సిబ్బంది శ్వేత, సురేష్ మత్స్యకారులు పాల్గొన్నారు.



చేపపిల్లలు పంపిణీ చేస్తున్న దృశ్యం

బతుకమ్మ పండుగకు పూర్వవైభవం

- పలు మండలాల్లో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-లింగంపేట్/సదాశివనగర్/పిట్లం/భిక్కనూర్

తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు అతి ముఖ్యమైన పండుగని.. బతుకమ్మ పండుగకు పూర్వ వైభవం తెచ్చిందని ఎంపీపీ గరీబున్నిసా నయీమ్, జెడ్పిటిసి శ్రీలత సంతోష్‌రెడ్డి, సర్పంచ్ బొల్లు లావణ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద మహిళలకు బతుకమ్మ పండుగ కానుకగా బతుకమ్మ చీరలు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. బతుకమ్మ పండుగకు ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిందని తెలిపారు. పండుగకు ప్రభుత్వం ఉచితంగా మహిళలకు చీరలు పంపిణీ చేయడం మహిళలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి, ఎంపీపీ గరీబున్నిసా నయీం, సర్పంచ్ బొల్లు లావణ్య, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఒంటరి సిద్ధారెడ్డి, ఎంపీటీసీ సమునిస బేగం, ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నరహరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫతియొద్దీన్, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, సీసీలు గంగరాజు, శ్రావణ్, మనసూర్ మెహెర్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని పలు గ్రామాల్లో బతుకమ్మ చీరలు బుధవారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలో రైతు వేదికలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని తిమ్మోజివాడి, సదాశివనగర్, మోడేగాం తదితర గ్రామాల్లో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. బి.ఆర్.యస్ మండలాధ్యక్షుడు బొలిపెల్లి మహేందర్‌రెడ్డి, తిమ్మోజివాడిలో సర్పంచ్ పొన్న స్వప్న, ఉపసర్పంచ్ సాకలి రాజన్న, టి.మోడేగాంలో ఉప సర్పంచ్ మంచర్ల రాజు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గౌడేల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పిట్లం : మండల కేంద్ర గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ కవిత విజయ్, సర్పంచ్ విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి బతుకమ్మ చీరలను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం సర్వమతాలకు ప్రధాన్యత కల్పిస్తూ నిరుపేద మధ్యతరగతి కుటుంబాల వారు పండగలను ఘనంగా నిర్వహించుకునేలా ఉచితంగా చీరలను పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కోఆప్షన్‌మెంబర్ రహిమాన్, ఉపసర్పంచ్ ఇబ్రహీం, వార్డు మెంబర్ గాండ్ల సత్యం, పంచాయతీ సెక్రెటరీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : భిక్కనూర్ పట్టణ కేంద్రంలో బతుకమ్మ చీరలను పట్టణ సర్పంచ్ తునికి వేణు, ఎంపీపీ గాల్‌రెడ్డి, జడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్‌తో కలిసి బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పండుగల సందర్భంగా ప్రతి ఒక్క కుటుంబానికి కానుకలు అందజేస్తుందని, సంక్షేమ ఫలాలు అందజేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందని తెలిపారు. అలాగే రామేశ్వర్‌పల్లి గ్రామంలో సర్పంచ్ పోతిరెడ్డి మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ నరేష్, సొసైటీ చైర్మన్ భూమయ్య, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, ఎంపీటీసీ సువర్ణ ప్రభాకర్, చంద్రకళ రాములు, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



సదాశివనగర్ : బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

నిధులు రాక గ్రామపంచాయతీలు అధ్వానం

- రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన జిల్లా కోఆర్డినేటర్ గీరెడ్డి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

గ్రామపంచాయతీలకు సంవత్సరం నుండి ఎస్ఎఫ్‌సి నిధులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని రాజీవ్‌గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన జిల్లా కోఆర్డినేటర్, పోసానిపేట సర్పంచ్ మహేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయక, కరెంట్ బిల్లులు, ట్రాక్టర్ కిస్తీలు కట్టడానికే కేంద్ర నిధులు సరిపోవటం లేదని, పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేని స్థితికి గ్రామపంచాయతీలు చేరుకున్నాయని సర్పంచులు ఎమ్మెల్యేలకు, మంత్రులకు కీలుబొమ్మలుగా మారినన్ని రోజులు సర్పంచుల బాధలు ప్రభుత్వానికి తెలువబోవని పేర్కొన్నారు. అంగన్వాడీలు, ఆశావర్కర్లు చేస్తున్న సమ్మె మాదిరిగా, సర్పంచులు సమ్మెలకు దిగితేనే, గ్రామ పంచాయతీల నిధులు, గ్రామాల అభివృద్ధికి అప్పుచేసి పెట్టిన డబ్బులు తిరిగి వస్తాయని ఆయన సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీల నిధులను విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

పదోరోజుకు ఆశావర్కర్ల సమ్మె

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలో ఆశావర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి 10వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆశావర్కర్ల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తెలుగు రాజమణి తెలిపారు. కరోనా సమయంలో తమ కుటుంబ సభ్యులను వదిలిపెట్టి ప్రాణాలను తెగించి పనిచేసినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్లను పట్టించుకోకపోవడం బాధకరంగా ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆశావర్కర్లను పట్టించుకోకపోవడం బాధాకరంగా ఉందని అన్నారు. సమాన పనికి సమాన వేతనాన్ని విస్మరించాయని తెలిపారు. అనంతరం ఎడపల్లి తహసీల్దార్, డిప్యూటీ తహసిల్దార్ జ్యోతికి వినతిపత్రాలను ఆశావర్కర్లు సమర్పించారు.

డిమాండ్ల సాధనకై హైదరాబాద్ తరలిన అంగన్‌వాడీలు

నవతెలంగాణ-పిట్లం

అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్ల సాధనకై బుధవారం హైదరాబాద్ పట్టణంలోని సుందరయ్య పార్క్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉద్యోగులు మాట్లాడుతూ.. తమ డిమాండ్ల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు సమ్మె చేపట్టిన ప్రభుత్వం స్పందన కరువవడంతో రాష్ట్ర రాజధానికి తరలి వెళ్లామన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రూ.26వేల వేతనం అందజేసి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తరలినవారిలో కుమ్మరి రాధా, అన్నారం అనురాధ, జంగం సుమలత, సుజాత, కారేగావ్ అనురాధ సుజాత, జగదీశ్వరి, గౌరవ్వ, పార్వతి, గంగామణి, శోభ, విజయలక్ష్మి, బాలామణి, జయంతి తదితరులు పాల్గొన్నారు.

షాదీముబారక్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-బోధన్

సాలూర గ్రామానికి చెందిన రీహనబీ కీ షాదీ ముబారక్ చెక్కులను బోధన్ మున్సిపల్ వైస్ చైర్మన్ సోహెల్, మాజీ రైతుబంధు మండల కోఆర్డినేటర్ బుద్దె రాజేశ్వర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉన్నారు.



చెక్కులు అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
గురువారం | అక్టోబర్ 05.2023 | www.navatelangana.com

రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రెండవ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 4న చర్చల సందర్భంగా ఇచ్చిన హామీలో భాగంగా రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని, త్రిసభ్య కమిటీ సమావేశాన్ని వెంటనే నిర్వహించి వందశాతం గ్రాస్ శాలరీ అమలు చేయాలని అన్నారు. రెండో ఈసీఏఎన్ ఎంలను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వం, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి అందరినీ రెగ్యులర్ చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తదితర 17 డిమాండ్ల ను పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై .ఓ మయ్య యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భారతమ్మ, సంధ్యారాణి, నాయకులు మంజుల, సావిత్రి, స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

మొరం దందాను అరికట్టాలి



తహశీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని జరుగుతున్న మొరం దందాను అరికట్టలని సిపిఎం మండల కార్యదర్శి కొండ గంగాధర్ తహశీల్దార్‌కు వినతి పత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యదేచ్ఛగా అక్రమ మురం దందా కొనసాగుతుందన్నారు. 935, 934 మాదాపూర్, మాక్లూర్ సర్వే నంబర్‌లో జోరుగా మొరం దందా కొనసాగుతుందన్నారు. అంతే కాకుండా వేబిల్ లేకుండా ప్రభుత్వ భూముల్లో మొరం తీయడం ద్వారా ప్రభుత్వా ఆదాయానికి గండి కొడుతున్నారని తెలిపారు. ఇదే విధంగా కొనసాగితే మాత్రం పార్టీ డ్డుకుంటామని అధికారులను హెచ్చరించారు.

ఫీజుల కోసం ఇబ్బంది పెడుతున్న నారాయణ హైస్కూల్ పై చర్యలు తీసుకోవాలి

- పీడీఎస్‌యూ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న నారాయణ హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలని పి.డిఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో ఎంఈఓకు బుధవారం వినతిపత్రం అందజేవారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో నారాయణ హై స్కూల్లో విద్యార్థుల నుంచి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు ఫీజులు చెల్లించకపోతే పరీక్షలకు అనుమతించబోమని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. సాయంత్రం కాలంలో క్లాసులు నిర్వహిస్తున్నారని, హైస్కూల్లో సరిపడా టాయిలెట్స్ లేకపోవడం వల్ల విద్యార్థులకు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. హెూమ్ వర్క్ చేయని విద్యార్థులను టీచర్స్ కొడుతున్నారని, ఇష్టం వచ్చినట్లు విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్నారని వాపోయారు. కార్యక్రమంలో దేవిక, మనోజు, వంశీ ,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

జీజీలో పీజీ తరగతులు ప్రారంభించాలి



ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గిరిరాజ్ ప్రభుత్వ పీజీ రెండవ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడియస్‌యు.) ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీన ప్రారంభం కావాల్సిన తరగతులు ఇప్పటికి కాకపోవడం అధికారుల నిర్లక్ష్యమని అన్నారు. విద్యార్థులకు వారి సిలబస్, టీచర్లు ఎవరని తెలియక అయోమయంలో ఉన్నారని తెలిపారు. వెంటనే విద్యార్థులకు తరగతులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ తరగతులు ప్రారంభం చేయకుంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నాగేష్, మంగ, యశ్వంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలి

- ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్



మాట్లాడుతున్న ఆరోగ్య విస్తరణ అధికారి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మారుతున్న సీజన్ కాలంలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలుతాయని, దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై శంకర్ అన్నారు. బుధవారం ఇందల్ వాయి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గన్నారం ఆరోగ్య ఉపకేంద్రం లోని స్త్రీ శక్తి భవన్లో జరిగిన సమావేశంలో జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఏడిస్ ఈజిప్టి అనే దోమ వల్ల డెంగ్యూ వ్యాధి ప్రబలుతుందని, ఈ దోమ పగటిపూట మాత్రమే కుడుతుందని, ఇది మంచి నీటిలో పెరుగుతుందని తెలిపారు. ప్రజలు తమ ఇంటి చుట్టుపక్కల నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఇంట్లోని పూల కుండీలు , పాత కూలర్లలో నీటిని తొలగించి ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని చేయాలని వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షులు అక్బర్ అలీ, ఐకెపి సిబ్బంది గోవింద్ , మమత పాల్గొన్నారు.

చెక్కులు అందజేత



నగదు బహుమతి అందజేస్తున్న అగ్రోస్ ప్రతినిధులు

నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని వెల్మల్ ప్రభుత్వ పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు బుధవారం చెక్కులను అందజేశారు. గత సంవత్సరం 9వ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన ఉగ్గిరి అష్మితకు రూ. 5000 రెండవ ర్యాంకు సాధించిన బీమర్తి మీనాకు రూ. 3500 చెక్కులు ఇచ్చారు. కార్యక్రమంలో కొరమండల్ మార్కెటింగ్ ఆఫీసర్ మహేశ్వర్ రెడ్డి, డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రణయ్, వెల్మల్ ప్రజాప్రతినిధులు నాయకులు జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు వెల్మల్ రాజన్న, వైస్ ఎంపీపీ గోజ్జి దేవందర్, సర్పంచ్ మచ్చర్ల గంగారాం, ఉపసర్పంచ్ ముప్పెడ నారాయణ, మాజీ ఎంపిటిసి గాధరి శ్రీధర్, కెజి.సురేష్, లింగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ షురూ

- డీఆర్‌డీఏ పీడీ చందర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బతుకమ్మ చీరలు బుధవారం నుండి జిల్లా వ్యాప్తంగా పంపిణీ ప్రారంభమైందని డిఆర్డిఏ పీడి బీ.చందర్ అన్నారు. బుధవారం నవ తెలంగాణ పత్రిక తో మాట్లాడుతూ జిల్లాకు చెందిన 5,72,002 మంది మహిళలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందులోను ఇప్పటివరకు 4,17,000 చీరలు జిల్లాకు వచ్చాయని చెప్పారు. బోధన్, బాల్కొండ, బాన్సువాడ నియోజకవర్గంలో చీరల పంపిణీ ప్రారంభమైందని తెలిపారు. ఆర్మూర్, నిజాంబాద్ రూరల్ ప్రాంతంలో గురువారం నుండి బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తారు అని అన్నారు. 25 రకాల డిజైన్లు, 25 కలర్లు చీరలు వచ్చాయని తెలిపారు. 9 గజాల చీరలు 70 వేల వరకు వచ్చాయని, 6 గజాల చీరలు 3,47వేలు చీరలు వచ్చాయని అన్నారు. దీనికి మున్సిపల్ పరిధిలో మెప్మా శాఖ వారు బాధ్యత వహిస్తారని, మండలాలలో ఎంపీడీవోలు బాధ్యతలు తీసుకొని చీరల పంపిణీ కార్యక్రమం చేపడతారని తెలిపారు.

అంగన్వాడీ టీచర్ల అరెస్టులపై రాస్తారోకో



ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం బుధవారం చలో హైదరాబాద్‌కు వెళ్తుండగా ఎక్కడికక్కడ అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ రాస్తారోకో నిర్వహించారు. అంగన్వాడీల అక్రమ అరెస్టులను నిరసిస్తూ స్థానిక ధర్నా చౌక్ వద్ద రాస్తారోకో నిర్వహించడంతోపాటు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ గత 24 రోజులుగా అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి మొరపెట్టుకోవటానికి హైదరాబాద్ బయలుదేరిన అంగన్వాడీ కార్యకర్తలను అర్ధరాత్రి నుండి ఎక్కడికి అక్కడ అరెస్టులు చేస్తూ గృహనిర్బంధంలో ఉంచుతూ పోలీస్ స్టేషన్లకు తరలించారన్నారు. మహిళలపై ప్రభుత్వం తన చులకన భావాన్ని మరొకసారి బయట పెట్టుకుందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు అంగన్వాడి ఉద్యోగులు ఐక్యంగా పోరాడుతారని హెచ్చరించారు. అనంతరం అసిస్టెంట్ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడి అంగన్వాడీ టీచర్లను విడుదల చేయించామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు, కటారి రాములు మల్యాల గోవర్ధన్ అంగన్వాడి యూనియన్ నాయకులు సరిత, సందీప ,జరీనా, తదితరులతో పాటు పెద్ద ఎత్తున అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ



కుట్టు మిషన్లు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని ముస్లిం సోదరీమణులకు 'మైనార్టీ కార్పొరేషన్' ద్వారా మంజూరురైన కుట్టు మిషన్లను మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయా ఆవరణలో ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన ముగ్గురు లబ్దిదారులతో పాటు మండలంలోని నల్లూరు గ్రామానికి చెందిన ఇద్దరికి, రెంజర్లలో ఒకరికి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మైనార్టీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తుందని అన్నారు. రాష్ట్రంలో మైనార్టీల పేదరికాన్ని నిర్మూలించడానికి నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తుచేశారు. అందుకోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో 204 మైనార్టీ గురుకులాలను ప్రారంభించారని, మైనార్టీలకు రుణాలు అందించిన ఘనత కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వాలు ముస్లింలను ఓటు బ్యాంకుకై వాడుకున్నారు తప్ప, ముస్లింలకు చేసింది శు న్యమన్నారు. షాదీముబారక్ పేరిట వివాహ ఖర్చుల కోరకు రూ.లక్ష రూపాయలను ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ-నర్సారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, మండల కో-ఆప్షన్ సభ్యులు మునిరోద్దీన్, ఉప సర్పంచ్ బ్రమ్మదండి సువర్ణ లింగం, నల్లూరు, రెంజర్ల సర్పంచులు సుగుణ, ఆకుల రాజేశ్వర్, ఎంపీడీవో దామోదర్, పంచాయతీ సెక్రటరీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

మోడీ పర్యటనతో ఒరిగిందేమీ లేదు



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మోడీ పర్యటన వల్ల ఉత్తర తెలంగాణ ప్రాంత అభివృద్ధికి ఒరిగిందేమీ లేదు అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి సుధాకర్ అన్నారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ నిజంగా దూరమైనట్లు నటిస్తున్నాయని, ఇది ముమ్మాటికీ ఎన్నికల స్టంటేనని భావిస్తున్నామని అన్నారు. పసుపు బోర్డు ఎన్నికల స్టంట్ మాత్రమేనని తెలిపారు.

ఎన్నికల స్టంట్ కాకపోతే గత ఐదేళ్ల క్రితం బాండ్ రాసి ఇచ్చినటువంటి ఎంపీ అరవింద్ రాష్ట్ర శాసనసభ ఎన్నికల కోడ్ వచ్చే ఈ తరుణంలో పసుపు బోర్డు చర్చ తీసుకొచ్చి మళ్లీ ఎన్నికల్లో గెలవాలని ఆశ పడుతున్నారని అన్నారు. ఒకవేళ పసుపు బోర్డు తెచ్చే ఆలోచన ఉంటే స్పష్టంగా పసుపు బోర్డు సంబంధించిన కార్యాలయం దానికి సంబంధించిన పనులు నిజామాబాద్ నుండి జరుగుతాయా, ఢిల్లీ నుండి జరుగుతాయా తేల్చలేదని అన్నారు. ఏ తేదీ నుండి పసుపు బోర్డు సంబంధించిన కార్యక్రమాలు జరుగుతాయో తెలిపేవారని అన్నారు. మరో నెల రోజుల్లో రైతుల చేతికి పసుపు పంట వస్తుందని పసుపు గిట్టుబాటు ధర నిర్ణయంచేయలేదని అన్నారు. పసుపు రైతులను, ప్రజలను మభ్యపెట్టడానికే కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం చూస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రేమ ఉంటే నిజామాబాద్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి కొత్త ప్రాజెక్టులు ఇచ్చేదన్ని అన్నారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ విషయంలో గతంలో తెలంగాణకు వచ్చిన మాజీ హెూం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ బోధన్ షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని చర్యలు చేపడతామని హామీ ఇచ్చి మర్చిపోయారని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం రానున్న శాసనసభ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కలిసి పోటీ చేయకుండా వేరువేరుగా పోటీ చేసి ఎన్నికల తర్వాత ఒక్కటయ్యిందుకే ఎత్తుగడలు జరిగాయఅనేది స్పష్టంగా అర్థమవుతున్నదని అన్నారు. దాంట్లో భాగంగానే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని తొలగించి కిషన్ రెడ్డిని రాష్ట్ర అధ్యక్షుడు చేయడంతో స్పష్టమైందని అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో మోడీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు జమ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని అన్నారు. ప్రెస్ మీట్ లో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ కార్యదర్శి వై.ఓమయ్య, ఆనంద్, యాదగిరి పాల్గొన్నారు.

5న బోధనలో షేక్ బాబు సంతాప సభ

ఈమధ్యకాలంలో మృతిచెందిన సీపిఐ జిల్లా నాయకులు షేక్ బాబు సంతాప సభ ఈనెల 5 బోధన్‌లోని పిఆర్టియు భవన్ రైల్వే గేట్‌వద్ద ఉంటుందని తెలిపారు. ఈ సంతాప సభలో ప్రజాస్వామిక వాదులు పాల్గొని షేక్ బాబుకు నివాళులర్పించాలని కోరారు.

విజేతలను అభినందించిన బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్



అభినందిస్తున్న బాల్‌బాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

42వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన జిల్లా బాలుర , బాలికల జట్లను బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు మానస గణేష్. ప్రధాన కార్యదర్శి శ్యామ్ బుధవారం అభినందించారు. సెప్టెంబర్ 30నుండి అక్టోబర్ రెండు వరకు పట్టణంలోని ఆల్ ఫోర్స్ నరేంద్ర హై స్కూల్ నందు నిర్వహించిన 42వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీల్లో బాలుర విభాగంలో విజేతలుగా నిలిచిన నిజాంబాద్ జిల్లా బాలుర జట్టును, బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచిన జిల్లా జట్టును బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు మానస గణేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి బి శ్యామ్, కోశాధికారి రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణమూర్తి, జాయింట్ సెక్రెటరీ సురేందర్, సంఘ సభ్యులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరి గుట్టకు రెండు బస్సులు ఏర్పాటు

నవతెలంగాణ-ఆర్మూర్

యాదగిరి గుట్టకు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి భక్తులకోసం రెండు బస్సులను ఏర్పాటు చేశారు.మండలంలోని అంకాపూర్ ఎమ్మెల్యే స్వగృహం నుండి బుధవారం పట్టణ సిద్దుల గుట్ట నుండి రెండు బస్సులలో యాదగిరి గుట్టకు గొట్టిముక్కల, మెట్టు పల్లి గ్రామస్తులు. బయలుదేరి వెళ్లారు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సొంత ఖర్చులతో బస్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-బాల్కొండ

మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద గురువారం మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ బుధవారం తెలిపారు. మండలంలోని గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

- ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

బడుగు బలహీన పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి అన్నారు బుధవారం మున్సిపల్ పరిధిలోగల పెర్కిట్ ఆదివాసి నాయక పోడు సేవా సంఘ భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని కుల సంఘాల అభివృద్ధికి పాటుపడుతున్నామని, మరో మారు తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరినారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్న ,టిఆర్ఎస్ నాయకులు పండిత్ పవన్, పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ పెంట భోజ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లూర్ సాయన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లోలం గంగాధర్, జిల్లా కోశాధికారి శాణం పవన్, జిల్లా ఉపాధ్యక్షుడు పెర్కిట్ మూడ అశోక్, జిల్లా ముఖ్య సలహాదారుడు ఖానాపూర్ సర్పంచ్ సింగిరెడ్డి మోహన్, అందాపూర్ సర్పంచ్ పుట్ట శ్రీనివాస్, జిల్లా మండల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి చేపూర్ మేడిపల్లి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను లెక్కపెట్టడానికి

ప్రతిపక్షాలకు ఐదేళ్లు పడుతుంది

- యువత ప్రతిపక్షాల మాయమాటల మత్తులో పడొద్దు
- అభివృద్ధికి యువత తోడవ్వాలి
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



శంకుస్థాపన చేస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-భీంగల్

బాల్కొండ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులను లెక్కపెట్టడానికి కాంగ్రెస్ బిజెపి నాయకులకు మరో ఐదు సంవత్సరాలు పడుతుందని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని తండాలు, గ్రామాల్లో సుమారు 40 కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బుధవారం శంకుస్థాపనలు చేశారు. రూప్ల తండాలో రూప్ల తండా నుండి చెంగల్ వరకు బిటి రోడ్ అభివృద్ధి పనుల శంకుస్థాపన1.80 కోట్లతో, రూప్ల తండా నుండి బడా భీంగల్ రోడ్ రిన్వల్ 56 లక్షలతో, ఎం.జి తండా గ్రామ పంచాయతీ నుండి బడా భీంగల్ బిటి రోడ్ రిన్వల్ 1.40 కోట్లతో శంకుస్థాపన, సికింద్రాపూర్ గ్రామంలో సికింద్రాపూర్ నుండి బెజ్జోరా వరకు బిటి రోడ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన 2.20 కోట్లతో, బెజ్జోరా సికింద్రాపూర్ రోడ్డు కప్పల వాగుపై రోడ్ డ్యామ్ నిర్మాణం 2.60 కోట్లతో, బెజ్జోరా గ్రామంలో బెజ్జోరా నుండి సికింద్రాపూర్ వరకు బిటి రోడ్ అభివృద్ధి పనుల శంకుస్థాపన 2.20 కోట్లతో, భీంగల్ నుండి తుంపల్లి రోడ్ వయా బెజ్జోరా రోడ్ పనుల శంకుస్థాపన 3.04 కోట్లతో, బెజ్జోరా సికింద్రాపూర్ రోడ్డు కప్పల వాగుపై రోడ్ డ్యామ్ నిర్మాణం 2.60 కోట్లతో, ముచ్కూర్ గ్రామంలో భీంగల్ నుండి తుంపల్లి రోడ్ వయా బెజ్జోరా, ముచ్కూర్ రోడ్ పనుల శంకుస్థాపన 3.04 కోట్లతో, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ, బాబానగర్ గ్రామంలో నాబార్డ్ గోడౌన్ కాంపౌండ్ వాల్‌సిసి ఫ్లాట్ ఫామ్,గోడౌన్ మెయిన్ రోడ్ సిసి గా మార్చుట కొరకు 1.41 కోట్లతో పనుల శంకుస్థాపన, కారేపల్లి గ్రామంలో 1.50 కోట్లతో కారేపల్లి నుండి రహత్ నగర్ రోడ్ అభివృద్ధి పనుల శంకుస్థాపన, కొత్త తండా లో రహత్ నగర్ రింగ్ రోడ్డు రిన్వల్ వయా కొత్త తండా 95 లక్షలతో, జాగిర్యాల గ్రామంలో మోర్తాడ్ భీంగల్ రోడ్డు 12 నుండి 16/5 వరకు అభివృద్ధి పనుల శంకుస్థాపన 4.30 కోట్ల వ్యయం గల పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి వెంట హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డా. మధుశేఖర్, డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, రైతు నాయకుడు కోటపాటి నర్సింహ నాయుడు, జెడ్పిటిసి చౌటుపల్లి రవి ,ఎంపీపీ ఆర్మూర్ మహేష్ ,పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నరసయ్య, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు స్థానిక ప్రజాప్రతినిధులు,మండల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
కామారెడ్డి
గురువారం | అక్టోబర్ 05, 2023 | www.navatelangana.com

బస్సుల కోసం విద్యార్థుల అవస్థలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని ఆదర్శ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు బస్సులు సమయానికి రాకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతూ కాలినడకన వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ డిపోకు చెందిన బస్సులు సమయానుకూలంగా రాకపోవడంతో బోధన్ డిపోకు చెందిన బస్సులపై సాఠాపూర్ చౌరస్తా వరకు వచ్చి అక్కడి నుంచి కాలినడకన వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేపటి నుంచి పాఠశాలలో పరీక్షలు ఉన్నాయని, నిజామాబాద్ డిపోకు చెందిన బస్సును కందకుర్తి వరకు సమయానుకూలంగా నడిపించాలని విద్యార్థులు కోరుతున్నారు.


బస్సుకోసం అవస్థ పడుతున్న విద్యార్థులు

విద్యార్థులకు ఉచిత ఆటో ప్రయాణం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని పోచారం గ్రామ పంచాయతీ పరిధిలోని రాంరావు మహరాజ్ తండాకు చెందిన విద్యార్థుల చదువుకోసం 3 కిలోమీటర్ల కాలినడకతో ప్రయాణం చేస్తున్నట్లు తన దృష్టికి రావడంతో పోచారం తండాకు చెందిన పవార్ రాంసింగ్ స్వచ్ఛందగా తన వంతుగా విద్యార్థుల కోసం ప్రత్యేక ఆటోను తన సొంత ఖర్చుతో విద్యార్థుల ప్రయాణం కోసం సిద్ధం చేసి బడికి పంపుతున్నట్లు తెలిపారు. దీంతో తాండవాసులు మాట్లాడుతూ.. తమ విద్యార్థుల కష్టాన్ని చూసి ముందుకు వచ్చి ఉచిత ఆటో తన వంతుగా సహాయం చేస్తున్న పవర్ రాంసింగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆయనతో పాటు తాండ వసూలు యువకులు పాల్గొన్నారు.


విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత ఆటో

జుక్కల్ అభివృద్ధే నా ధ్యేయం

- ఎమ్మెల్యే హనుమంత్ షిండే
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ అభివృద్ధే తమ ధ్యేయమని ఎమ్మెల్యే హనుమంత్ షిండే అన్నారు. బుధవారం మండలంలోని మద్నూర్, గోజేగావ్, సోమూర్, రాచూర్, దన్నూర్ గ్రామాల్లో రూ.17కోట్ల 44లక్షల నిధులు మంజూరు కాగా ఆ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మద్నూర్ మండలంలో ముఖ్యమైన రోడ్లకు, బ్రిడ్జిలకు 17 కోట్ల 44 లక్షల నిధులు అభివృద్ధి పనులకు గాను మంజూరు చేసినందుకు మద్నూర్ మండల తరపున జుక్కల్ నియోజకవర్గం తరపున ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మద్నూర్ మండల కేంద్రంలో రూ.9కోట్ల నిధులతో సెంటర్ లైటింగ్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఐదు లక్షల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. మండలంలోని గోజేగావ్ గ్రామానికి వెళ్లడానికి మధ్యలో లెండివాగుపైన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం మూడు కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరైన దానికి అదే విధంగా సోనాల రోడ్డు నుంచి బ్రిడ్జి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 50 లక్షల నిధులు, గోజేగావ్ గ్రామం నుంచి మహారాష్ట్ర బార్డర్ వరకు బీటి రోడ్డు నిర్మాణం కోసం ఒక కోటి నలభై లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండలంలోని సోమూర్, అంతాపూర్ మధ్యలో గల వాగుపైన వంతెన నిర్మాణానికి మూడున్నర కోట్లు నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. మద్నూర్ జుక్కల్ వెళ్లే డిటి రోడ్డు నుంచి సోమూరు వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం 60 లక్షల నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. ధన్నూర్ గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఐదు లక్షల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. ఇక అతి ముఖ్యమైన రాచూర్ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం కోసం రెండు కోట్ల 70 లక్షల నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మద్నూర్ సర్పంచ్ సురేష్, గోజేగావ్ సర్పంచ్ అనిత ఇరవంత్ దేశముఖ్, అంతాపూర్ సర్పంచ్ కుమారుడు రాజు, సోమూరు సర్పంచ్ గంగాబాయి, కాశీనాథ్ పటేల్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు వాగ్మారే లక్ష్మీబాయి, మండల జెడ్పీటీసీ కుటుంబ సభ్యులు కథలయ్య, మద్నూర్ సింగిల్విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బస్సీ పటేల్, యూత్ మండలాధ్యక్షులు సుధాకర్ పటేల్, డోంగ్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శశాంక్ పాటిల్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీరాజ్ శాఖ ఏఈ మధుసూదన్, ఆర్అండ్‌బీ శాఖ డిప్యూటీ ఈఈ కిషన్, ఏఈ వినోద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


మద్నూర్ గోజేగావ్ గ్రామాల్లో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

చురుగ్గా కొనసాగుతున్న వరి కోతలు

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలంలో వర్షాకాలం వరి పంట కోతలకు రైతన్నలు శ్రీకారం చుట్టారు. మండలంలో వర్షాకాలం సీజన్‌లో 14,421 ఎకరాలు సాగు చేయగా బుధవారం నుంచి వరి కోతలు ప్రారంభమయ్యాయి. గంటకు రూ.2800 కోత యజమానులు వసూలు చేస్తున్నారు. మండలంలోని వీరన్నగుట్ట గ్రామ శివారులో వరి కోతలు ప్రారంభించారు.

కూనేపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ మేక విజయ సంతోష్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కూనేపల్లి గ్రామంలో జడ్పిటిసి మేక విజయ సంతోష్, సర్పంచ్ రొడ్డ విజయ లింగం సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. జిల్లా పరిషత్ నిధుల నుంచి నాలుగు లక్షల రూపాయలు మంజూరు కాగా ఈ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కరణ్‌రెడ్డి, ఉప సర్పంచ్ మల్లేష్, ఎంపీటీసీ భర్త గంగాదాస్, శ్రీనివాస్‌గౌడ్, స్థానిక యువత, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ


బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో బుధవారం ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయానికి ప్రతీకైన బతుకమ్మ పండుగకు సర్కారు చీరలు సిద్ధం చేసిందని తెలిపారు. ప్రతి ఇంటా ఆడబిడ్డలు ఆనందంతో ఉండేలా ప్రతి ఏటా ఇచ్చే బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులకు చేయూతనివ్వడంతో పాటు ఆడబిడ్డలకు చిరుకానుక ఇవ్వాలన్న మహెూన్నత లక్ష్యంతో 2017లో ముఖ్యమంత్రి కేసీఆర్ చీరల పంపిణీ ప్రారంభించినట్లు పేర్కొన్నారు. నేతన్నలను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే, కేంద్రం టెక్స్‌టైల్ ఉత్పత్తులపై జీఎస్టీ విధిస్తూ వారి బతుకుల్ని ఆగం చేస్తున్నదని ఎంపీపీ విమర్శించారు. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచులకు క్రికెట్ కిట్లను అందజేశారు. గ్రామాలలో యువకులు క్రీడల పట్ల మక్కువ చూపిస్తున్నారని పేర్కొన్నారు. యువకులు క్రికెట్ కిట్లను గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉంటుందని ఆదుకోవడానికి యువకులు ఉపయోగించుకోవాలని సూచించారు. క్రీడలతో మానసికంగా ఉల్లాసంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తిరుమలరెడ్డి, సొసైటీ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, ఎంపీఓ సూర్యకాంత్, ఏపీఎం రవీందర్, కో ఆప్షన్‌మెంబర్ జాఫర్ సా, బీఆర్ఎస్ యూత్ మండల్ ప్రెసిడెంట్ చెప్ప రమేష్, ప్రేమ్‌సింగ్ ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు లబ్దిదారులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో ఉపాధిహామీ ప్రజావేదిక

- అవినీతికి పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్లకు రికవరీకి ఆదేశం

నవతెలంగాణ-ఎడపల్లి

మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో బుధవారం ఎంపీడీవో వేణుగోపాల్ అధ్యక్షతన డిఆర్డిఏ పిడి చందర్ నాయక్ తో పాటు ఉపాధి హామీ జిల్లా స్థాయి ఉన్నత అధికారులు ఉపాధిహామీ ప్రజావేదికను నిర్వహించారు. 2022 మార్చ్ నుంచి 2023 మార్చి చివరి వరకు ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో చేపట్టిన ఉపాధి హామీ పనుల పనితీరును ఆడిట్ బృందం చేపట్టారు. ఎడపల్లి, మంగళ్‌పాడ్, కుర్నాపల్లి గ్రామాలతో పాటు జంలం, జైతాపూర్, తానాకలాన్, అంబం.వై, ఏఆర్‌పీ క్యాంప్ గ్రామాలలో చేపట్టిన ఉపాధి హామీ పనులను స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పనులను పరిశీలించారు. గ్రామాల వారీగా నిధులు మంజూరు అయితే పూడికతీత పనులు, మొక్కలు నాటడం, మురికి కాలువల శుభ్రత, మాటు కాలువ తీయడం తదితర పనులను పరిశీలించారు. అలాగే చెరువులలో పూడికతీత పనులను సైతం చేయించారు. అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించి నివేదికలను తయారు చేశారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో 14వ మహాజన సభను నిర్వహించారు. పలు గ్రామాలలో ఉపాధి హామీ సిబ్బంది అవకతవకలకు పాల్పడినట్టు డిఆర్పిలు సభలో వెల్లడించారు. ఉపాధి కూలీ పనులకు రాకుండా ఇండ్లలో ఉన్న వారికి హాజరు వేసినట్లు డిఆర్పిలు సభలో నిర్ధారించారు. కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు అవినీతికి పాల్పడి కూలీలు పనికి రాకున్నా.. వారి స్థానంలో వేరే సంతకాలు పెట్టి డబ్బులను తీసుకున్నట్లు డిఆర్పీలు అధికార దృష్టికి తెచ్చారు. ప్రతి కూలికి డబ్బులు ఇవ్వాల్సింది పోయి కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు అవినీతికి పాల్పడ్డారని డిఆర్పీలు ఆరోపించారు. అనంతరం జిల్లా డిఆర్డిఏ పిడి చందర్ నాయక్ మాట్లాడారు. జిల్లాలోనే ఎడపల్లి మండలం ఉపాధి హామీలో మొదటి స్థానంలో ఉన్నట్లు ఆయన గుర్తు చేశారు. అసిస్టెంట్లు చేతినిండా పనులు కల్పించడం సంతోషనీయమన్నారు. అనంతరం ఎంపీడీవో గోపాలకృష్ణ మాట్లాడారు గత రెండు సంవత్సరాల కాలం నుండి హరితహారం, ప్రకృతివనాలు, మొక్కల పెంపకంతో పాటు ఉపాధి కూలీలకు చేతినిండా పనులను తమ సిబ్బంది కల్పిస్తున్నారని ఆయన అన్నారు. ఒకరిద్దరు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తప్పిదాలు చేశారని డిఆర్పిలు వివరించారు. అయితే వారి నుంచి రికవరీ తప్పకుండా చేస్తామని పిడి చందర్ నాయక్ తెలిపారు. సమావేశంలో ఏవివో నారాయణ, ఎస్‌పిఎం దత్తు, ఎస్ఆర్పి మనోహర్, ఎడపల్లి మండల ఏపీవోలు శ్రీవాణి, గంగారాం, టెక్నికల్ అసిస్టెంట్లు జ్యోతి, శైలజ, ఆయా గ్రామాల ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


ఉపాధిహామీ ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

సమయపాలన పాటిస్తూ రికార్డులు పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శంకర్, ఎంపీవో గౌస్ ఉద్దీన్

నవతెలంగాణ-రెంజల్

గ్రామ కార్యదర్శులు తమ విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా సమయపాలన పాటించాలని ఎంపీడీవో శంకర్, ఎంపీఓ గౌస్ ఉద్దీన్ స్పష్టం చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో గ్రామ కార్యదర్శులు ఆయా గ్రామాలలో అందుబాటులో ఉండాలని వారు సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలలో తమ పంచాయతీ నిధులను దృష్టిలో పెట్టుకొని ఈఎంఐ, కరెంట్ బిల్లులను సక్రమంగా చెల్లించుకోవాలని సూచించారు. పంచాయతీలకు సంబంధించిన రికార్డులను పూర్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శులు రాజేంద్రరావు, రాఘవేందర్‌గౌడ్, శ్రీకాంత్, సుమన్, సిహెచ్.సాయిలు, కృష్ణ, సాయిబాబా, సునీల్, మహబూబ్ అలీ, నవీన్, రాజు, రోజా, రాణి ,గౌతమి, అమ్రీన్, రజిత, తదితరులు పాల్గొన్నారు.

బిజ్జల్‌వాడిలో పశువులకు ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని బిజ్జల్ ఓవాడి గ్రామంలో పశువైద్య శాఖ ఆదేశాల మేరకు మండల వెటర్నరీ శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత వైద్యశిబిరాన్ని సర్పంచ్ గౌళే యాదవ్ అధ్యక్షతన బుధవారం ప్రారంభించారు. వెటర్నరీ వైద్యుడు చికిత్సలు నిర్వహించినట్టు జుక్కల్ మండల వెటర్నరీ డాక్టర్ వై.పండరీనాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశువైద్యుడు పండరినాథ్ మాట్లాడుతూ.. గ్రామంలోని 51 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స చేశామని, 33 పశువులకు సాధారణ చికిత్సలు చేసినట్టు వివరించారు. 27 దూడలకు నట్టల నివారణ మందులు వేశామని వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌళే యాదవ్, పశువుల డాక్టర్ పండరినాథ్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ బస్వరాజ్, గోపాల మిత్రులు సంజీవ్, అంజయ్య, పాడి రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


పశు వైద్యశిబిరంలో మందులు పంపిణీ

భిక్షాటన చేసిన ఆశా కార్యకర్తలు

నవతెలంగాణ-బిచ్కుంద/రెంజల్

తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని గత కొన్ని రోజులుగా ఆశ వర్కర్లు చేస్తున్న సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు భిక్షాటన చేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆశలకు ఈఎస్ఐ, పిఎఫ్‌తో పాటు ఉద్యోగ భద్రత కల్పించి ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని ప్రభుత్వం ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, పనిభారం తగ్గించి జాబ్‌చార్ట్ విడుదల చేయాలని 32 రకాల రిజిస్టర్‌లు ప్రభుత్వమే అందజేయాలని ప్రసూతి సెలవులు కల్పించాలని, తదితర న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని ఆశ కార్యకర్తల మండల అధ్యక్షురాలు అనిత డిమాండ్ చేశారు. ఆమె వెంట సిఐటియు నాయకులు సురేష్‌గొండ, ఆశాకార్యకర్తలు శోభ, లక్ష్మీ ఆశాకార్యకర్తలు ఉన్నారు.

రెంజల్ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత పది రోజులుగా సమ్మె చేస్తున్న ఇంతవరకు ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని ఆశావర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆశాలు బిక్షాటన చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, హెూటల్లు, అధికారులు ప్రజాప్రతినిధుల వద్ద బిక్షాటన చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు 18 వేల రూపాయల గౌరవ వేతనాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లావణ్య, కవిత, రేవతి, నాజియా, ఆజ్మీర, శారద, శ్యామల, సావిత్రి, సువర్ణ, గంగామణి, పావని, భాగ్య, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.


బిచ్కుంద : భిక్షాటన చేస్తున్న ఆశాకార్యకర్తలు

వ్యాపార సముదాయాలకు స్థలం కేటాయించాలి

- కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు భగవాన్, మైనారిటీ రాష్ట్ర నాయకులు సుల్తాన్

నవతెలంగాణ-మద్నూర్

సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు ప్రారంభమైతే పాత బస్టాండ్ సమీపంలోని ఇరువైపులా గల వ్యాపార సముదాయాలు పూర్తిగా తొలగింపునకు గురవుతాయని, అలాంటి వారికి ప్రభుత్వ స్థలంలో వ్యాపార సముదాయాలకు స్థలం కేటాయించాలని కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు భగవాన్, మైనారిటీ రాష్ట్ర నాయకులు సుల్తాన్ డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడారు. మద్నూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం కోసం జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు సిండే బుధవారం శంకుస్థాపన చేయడం చాలా సంతోషకరమని అన్నారు. కానీ సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనులు చేపడితే రోడ్డుకు ఇరువైపులా వ్యాపార సముదాయాలు పూర్తిగా తొలగిపోయే ఆస్కారం ఉన్నందున గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో గల వ్యాపార సముదాయలకు తొలగిపోతే వెంటనే ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి వాటిని నూతనంగా నిర్మింప చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బాగేపల్లి గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కును అందజేసినట్లు సర్పంచ్ పాముల సాయిలు తెలిపారు. గ్రామానికి చెందిన సుంకరి అరుణ్‌కు రూ.48వేలు మంజూరు చేయడానికి సహకరించిన బోధన్ ఎమ్మెల్యే మొహమ్మద్ షకీల్ ఆమీర్‌కు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, సుంకరి విట్టల్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.


సీఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న సర్పంచ్

అభివాదాన్ని స్వీకరించిన ప్రధాని

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ ఎంపీపీ రజిని కిషోర్, జడ్పిటిసి మేక విజయ సంతోష్ అభివాదాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వీకరించారు. తెలంగాణలో బిజెపి పార్టీ గెలుపు కోసం తమ వంతు సహకారాన్ని అందించాలన్నారు.

నేడు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలో స్పోర్ట్స్ కిట్స్‌ను గురువారం పంపిణీ చేయనున్నట్టు ఎంపిడిఓ లక్ష్మీ బుధవారం తెలిపారు. క్రికెట్, వాలీబాల్ తదితర కిట్స్‌ను పంపిణీ చేయనున్నట్టు పేర్కొన్నారు.

బోధన్‌లో ఉచిత చేప పిల్లలు పంపిణీ

నవతెలంగాణ-బోధన్‌టౌన్

పట్టణంలోని పాండు, చిక్కి చెరువులకు 2లక్షల చేప పిల్లలను బోధన్ ఎమ్మెల్యే షకీల్ బుధవారం పంపిణీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చెక్కి చెరువుకు రూ.లక్ష చేప పిల్లలను పంపిణీ చేశామన్నారు. అలాగే పాండు చెరువు బతుకమ్మ నూతనంగా నిర్మించి పార్కుగా నూతన పార్కుగా నిర్మిస్తామన్నారు. 2కోట్ల బతుకమ్మ చెరువు అభివద్ధి నిర్మిస్తామని ఆయన అన్నారు. మత్స్యకారులకు సంక్షేమ ఫలాలు అందే విధంగా ఉచిత వాహనాలు అందజేశామని కేసిఆర్‌కు ఈ ఆలోచన రావడం ఎంతో సంతోషదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బుద్దె సావిత్రి, పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గంగాధర్, కౌన్సిలర్ గంగారెడ్డి, మత్స్యకారుల సంఘం కోట అబ్బయ్య, మత్స్యకారులు పాల్గొన్నారు.

చంద్రబాబును విడుదల చేయాలి

- కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

పట్టణంలో టీడీపీ, కాంగ్రెస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఏపీ మాజీ సీఎం చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న నాయకులు

ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్

ననవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం రూ.9 కోట్ల నిధులు తన హాయంలో జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతుషిండే మంజూరు చేయడం పట్ల గ్రామస్తుల తరపున సర్పంచ్ ఎమ్మెల్యే హనుమంతు షిండేను ఘనంగా సన్మానించారు. ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మండల కేంద్రమైనప్పటికీ ఎందరో సర్పంచులు పదవులు చేపట్టినా తన హయాంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు 9 కోట్ల నిధులు మంజూరు కావడం సంతోషంగా ఉందని సర్పంచ్ సురేష్ తెలిపారు.


ధన్యవాదాలు తెలుపుతున్న సర్పంచ్

ఎన్నికల కోడ్ ముందు

శిలాఫలకాలకు భలేగిరాకి



శిలాఫలకాలను తయారు చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సమయం ఆసన్నమవుతున్న సందర్భంగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ శిలాఫలకాలను వేసి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామంటూ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందనే సమాచారం ప్రజల్లోకి వెళుతుందన్నారు. శిలాఫలకాలకు రెగ్యులర్‌గా (మామూలు రోజులలో) నాలుగైదు శిలాఫలకాలు ఒకరిద్దరు చేసేవారు. ఇప్పుడు రాత్రి మూడు, నాలుగు గంటల సమయం వరకు కూడా నాలుగైదు టీమ్లతో కలుపుకొని శిలాఫలకాలు తయారు చేస్తున్నారు. అంటే.... ఇన్ని రోజులు గుర్తుకు రాని అభివృద్ధి కార్యక్రమాలు రాజకీయ నాయకులకు ఎన్నికల సమయంలోనే గుర్తు వస్తుందా.. అంటూ ప్రతినిత్యం రోడ్డున వెళ్లే ప్రజలు అంటున్నారు.

చేపపిల్లలు విడుదల చేసిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ- జక్రాన్ పల్లి

ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సహకారంతో మండల కేంద్రంలో 100శాతం రాయితీ వచ్చిన 11 లక్షల 71వేల చేపపిల్లలని ఎంపీపీ కుంచాల విమల రాజు మొదటగా మండల కేంద్రంలోని పెద్ద చెరువులో చేపలు విడుదల చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నట్ట బోజన్న, సర్పంచ్ జక్కం చంద్ర కల బాల కిషన్, ఎంపిటిసి, రుపాల గంగరెడ్డి, మండల్ కో ఆప్షన్ సభ్యులు బుల్లెట్ అక్బర్ ఖాన్, సర్పంచులు, ఎంపీటీసీలు, తహసీల్దార్, ఎంపీడీవో. ఫిషర్ డిపార్ట్మెంట్ అధికారులు, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



చేపపిల్లలను విడుదలచేస్తున్న ప్రజాప్రతినిధులు

కిసాన్ క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి

- మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రాజశేఖర్ రావు



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని అన్ని గ్రామాల రైతులు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కేసీసీ (కిసాన్ క్రెడిట్ కార్డు)కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్. రాజశేఖర్‌రావు బుధవారం తెలిపారు. గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు పోషణ కొరకు ఈ పథకంలో రూ.లక్ష 60వేల వరకు షురిటీ లేకుండా లోను ఇవ్వడం జరుగుతుందన్నారు. అంత కంటే ఎక్కువ మొత్తం కావాలనుకుంటే షురిటీ అవసరం ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ఆసక్తి ఉన్న రైతులు మండల పశు వైద్య కార్యాలయంలో దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా పంజాబ్ నేషనల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, యుసిఓ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, కెనరా బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంకు, లలో ఖాతా కలిగిన వారు అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కులసంఘాల భవనాలకు శంకుస్థాపన



శంకుస్థాపన నిర్వహిస్తున్న ఎంపీపీ లావణ్య లింగాగౌడ్

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి ఇటీవల రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గుండ్ల సంఘం, శ్రీకృష్ణ కురుమ సంఘం,మల్లన్న కురుమ సంఘం వారికి స్వంత భవనాల కోసం నిధులు మంజూరు చేయడంతో బుధవారం ఎంపీపీ లావణ్య లింగాగౌడ్, సర్పంచ్ వనజ గోవర్ధన్ గౌడ్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను స్వరాష్ట్రంలో సాధ్యమైందని అన్నారు. రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బాల్కొండ నియోజవర్గానికి కనీ విని ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో మంత్రికి మద్దతు తెలుపుతామని ఏకగ్రీవంగా తీర్మానాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డి మహేందర్ రెడ్డి. ఏ ఈ షరీఫ్. బాల్కొండ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రెడ్డి. చైర్మన్ సురాజ్ రెడ్డి ఎంపీడీవో సంతోష్ కుమార్, సర్పంచ్ వనజ గోవర్ధన్ గౌడ్, ఎంపీటీసీ కవితా శ్యామ్, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ న్యాయానంది సాయన్న, ఉపసర్పంచ్ న్యవనంది రాజేందర్, చిట్టాపూర్ బీఆర్ఎస్ నాయకులు మూడు సంఘాల పెద్ద మనుషులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షల శిబిరం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం లయన్స్ క్లబ్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ సర్పంచ్ సక్కారం అశోక్ ప్రారంభించారు. కంటి వైద్యులు ప్రతాప్ గౌడ్ 50మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 15 మందికి మోతే బిందు కంటి ఆపరేషన్ లు అవసరమని గుర్తించారు. వీరికి నిజామాబాద్ లో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నిజామాబాద్ సభ్యులు, గ్రామస్తులు సర్గం, రవి, నారాయణ, గంగాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు నర్సింగ్ కోసం విదేశీ ఉద్యోగ నియామకాలు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

నర్సింగ్, సంబంధిత ఉద్యోగ అవకాశాలు గురించి సమాచారాన్ని అందించడానికి తెలంగాణలోని వివిధ జిల్లాలోని నమోదు డ్రైవ్ కామ్ వర్కుషాపులను ఈనెల 5న నిర్వహిస్తున్నట్టు నిజామాబాద్ జిల్లా ఉపాధి కల్పనా అధికారి సిరిమల్ల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్), తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ , వివిధ దేశాల్లో నర్సింగ్ కోసం విదేశీ ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. తిరుమల నర్సింగ్ కళాశాల బర్ధీపూర్ గ్రామం, డిచ్‌పల్లి మండల్, నిజామాబాద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం %ష్షష్.శీఎషీవ్.వశ్రీఖఅస్రుఖ.స్రశీజ.ఱఅ% సందర్శించండి లేదా 6302292450, 7893566493 సంప్రదించాలని కోరారు.

లెర్నింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-ముప్కాల్

'డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్' కోరకు దరఖాస్తులు చేసుకున్న వారికి గురువారం 'డ్రైవింగ్ లైసెన్స్ లర్నింగ్' మేళాను సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మేళాను నిర్వహిస్తున్నట్టు

వేల్పూర్ మండల కేంద్రం ఎక్స్ రోడ్డు వద్ద గల మార్కెట్ కమిటీ ఆవరణలో ఈమేళా ఉంటుందని ముప్కాల్, వేంపల్లి, నల్లూరు గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులు గ్రహించాలని కోరారు.

ఆశాలతో వెట్టిచాకిరి చేయించుకోవడం

ఈ ప్రభుత్వానికే చెల్లింది

- మాజీ ఎమ్మెల్సీ, రూరల్ కాంగ్రెస్ ఇంచార్జీ డాక్టర్ భూపతి రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి/కమ్మర్‌పల్లి

ఆశాకార్యకర్తలతో అన్నిసర్వేలు చేయించుకుంటూ చాకిరీ చేయించుకోవడం ఈ ప్రభుత్వానికి చెల్లిందని తెలిపారు. ఒక వాచ్మెన్ కూడా ఇంత తక్కువ వేతనంతో నెలపాటు కుటుంబాన్ని గడప లేరని మాజీ ఎమ్మెల్సీ, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. బుధవారం ఇందల్‌వాయి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆశా కార్యకర్తల దీక్ష శిబిరాన్ని సందర్శించి కాంగ్రెస్ పార్టీ ఎళ్ళవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ అన్ని సర్వేలు చేయించుకుంటూ వేతనాలకు వచ్చేసరికి ఏడ్చినోడి మొఖం తూడ్చిన చందగా నెలకు ఎంతో కొం త అందజేసి చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, రెండు నెలల లోపే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, వచ్చిన వెంటనే ఆశ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఆశ కార్యకర్తల సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించిందని వివరించారు. దీంట్లో ఉన్న వారందరూ పేద వారేనని, వీరికి కనీసం సమాన పనికి సమాన వేతనం అన్న అందజేసి న్యాయమైన డిమాండ్ తీర్చాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వం ఇంకోపక్క మధ్యాహ్న భోజన కార్మికులు కానీ అంగన్వాడీలకు కూడా డిమాండ్లు తీర్చకుండా రోడ్డుపై బైఠాయిస్తున్న పట్టించుకోకుండా విడ్డూరంగా ఉందన్నారు. మహిళలు భిక్షాటన చేస్తూ టెంట్లవద్ద చిన్న పిల్లలతో కూర్చున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా కావడం లేదని అన్నారు. ఇకనైనా వారి డిమాండ్ ను సానుకూల దృకృథంతో ఆమోదించాలని భూపతిరెడ్డి కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, సంతోష్ రెడ్డి,ఉప సర్పంచ్ బైరయ్య, నారాయణ్ నాయక్,కర్ప మోహన్ తో పాటు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరహార దీక్ష నిర్వహిస్తున్న కార్యకర్తలకు మద్దతు తెలుపుతున్న భూపతిరెడ్డి

కమ్మర్‌పల్లి:మండలంలోని బషీరాబాద్ చౌరస్తా వద్ద కొనసాగుతున్న చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశాల సమ్మె బుధవారంతో పదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు చౌట్ పల్లి గ్రామంలో దుకాణ సముదాయాలు, ప్రజా ప్రతినిధుల వద్ద భిక్షాటన చేస్తూ ప్రభుత్వానికి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు శాంతి మాట్లాడుతూ.. సుమారు రెండు దశాబ్దాలుగా ఆశా వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ తమకు ప్రభుత్వాలు చాలీచాలని జీతాలు చెల్లించి పబ్బం గడుపుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాలకు ప్రభుత్వం పనికి తగ్గ వేతనం అందించాలని, రూ.18వేల ఫిక్స్ వేతనంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆశాలకు పని భారం తగ్గించి జాబ్ చార్ట్ 32 రకాల రిజిస్టర్స్ వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సరఫరా చేయాలన్నారు. సీనియర్ ఆశా వర్కర్లను సెకండ్ ఏఎన్ఎంలుగా నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చౌట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లావణ్య, కోశాధికారి సంధ్య, కార్యదర్శి మమత, సహ కారదర్శి లత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి :భిక్షాటన చేస్తున్న ఆశాకార్యకర్తలు

మోడీ, కేసీఆర్ ఇద్దరూ దొంగలే

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ కార్యదర్శి నగేష్ రెడ్డి విమర్శ

నవతెలంగాణ మోపాల్

మోడీ, కేసీఆర్ ఇద్దరూ దొంగలేనని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టీపీసీసీ కార్యదర్శి నగేష్ రెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలో బుధవారం మాజీ మండల అధ్యక్షుడు బున్నే రవి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ.. మోడీ కేసీఆర్ ఇద్దరు లోపాకారి ఒప్పందంతో ఉన్నారని, ఇప్పుడు ఎక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందోనని, ఓటు బ్యాంకు చీల్చడానికి కేసీఆర్‌పై మోడీ విమర్శలు చేశారని అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా తెలంగాణకు, నిజామాబాద్ జిల్లాకి ఏం చేశారని ఏ ముఖం పెట్టుకొని జిల్లాలో అడుగు పెట్టారని ప్రశ్నించారు. ఐదేళ్లుగా గుర్తుకురాని పసుపు బోర్డు మూడు నెలల్లో ఎలక్షన్స్ వస్తున్నాయని ఉద్దేశంతో కేవలం ఓట్ల కోసమే ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎందుకు చేయలేదని ఆయన అడిగారు. 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఇప్పటికీ ఇవ్వలేదని, స్విస్ బ్యాంక్ నల్లధనం తెచ్చి ప్రతికుటుంబానికి 15లక్షల రూపాయలు ఇస్తానన్నారు కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. కేవలం అంబా నీ, ఆదానికీ తొత్తుగా వ్యవహరిస్తున్నాడని తప్ప ఆయన దేశానికి ఒరగబెట్టింది ఏమీ లేదని, కేసిఆర్ ప్రభుత్వం కూడా బిజెపితో లాలూచీపడిందని అందుకే ఇంత అవినీతి చేసినా కూడా మోడీ ప్రభుత్వం ఏం అనడం లేదని అన్నారు. ఎంపీ మాటల్లో తప్ప చేసింది ఏమీ లేదని, కాంగ్రెస్ హయాంలోనే పాస్ పోర్ట్ ఆఫీస్, పీఎఫ్ ఆఫీస్ వచ్చిందని అన్నారు. రూరల్ ఎమ్మెల్యే కేవలం తన పార్టీ కార్యకర్తలకు మాత్రమే దళిత బంధు పథకం ఇస్తున్నారని మామూలు ప్రజలకి ఏమాత్రం ఇవ్వట్లేదు మళ్లీ దళిత బందులో కూడా 20, 30శాతం కమిషన్ తీసుకొని ఇస్తున్నారతప్ప అసలైన నిరుపేదలకు అందడం లేదని అన్నారు. ఆఖరికి బీసీ బందులో 20శాతం కమిషన్ తీసుకుంటున్నారని, ఇటువంటి దద్దమ్మ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో ఉండదని అన్నారు. తాను మార్కెట్ కమిటీ చైర్మన్ ఉన్న సమయంలో పసుపు విషయంలో మద్దతు ధరతో పాటు అదనంగా కూడా ఇప్పిచ్చామని తెలిపారు. కమిషన్ల కోసమే మంచిప్ప ప్రాజెక్టు రీడిజైనింగ్ చేశారని, దీంతో దాదాపు 8వేల మంది ప్రజలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. మళ్ళీ ఎలక్షన్స్ వస్తున్నాయి కాబట్టి రూరల్ ఎమ్మెల్యే మంచిప్ప గ్రామానికి వచ్చి కల్లబొల్లి మాటలు చెప్తారని, ఆయన మాటలు నమ్మొద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మంచిప్ప ప్రాజెక్టుపై



సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి

హై లెవెల్ కమిటీ వేసి పాత డిజైన్ ప్రకారమే ప్రాజెక్టు ఉండే విధంగా చూస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు పథకాలపై తొలి సంతకం ఉంటుందని, గ్రూప్ వన్ పరీక్ష పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ బంజారాలపై నిజమైన ప్రేమ రాష్ట్ర ప్రభుత్వానికి, లేదని కేవలం వారిని ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారని, ఎలక్షన్స్ వస్తున్నాయని బంజారా భవనం నినాదం తెచ్చారని, జిల్లాకు ఒకటి కాదు.. మండలానికి ఒక కేంద్రం చేయాలని అన్నారు. అప్పుడే బంజారాలకు నిజమైన న్యాయం జరుగుతుందని, ఇప్పటి కూడా కొన్ని తండాలలో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని తెలిపారు. సమావేశంలో గంగారెడ్డి సాయి కుమార్, నరహరి, రవి, చంద్ర నాయక్, సాయన్న, లచ్చారెడ్డి, కిషన్, అశోక్, పోశెట్టి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్బన్ ఎమ్మెల్యేకు మధ్యాహ్న భోజన కార్మికుల వినతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఏడవ రోజు ధర్నా చౌక్‌లో నిరవధిక సమ్మె నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని నిజామాబాద్ కౌన్సిల్ సమావేశానికి హాజరైన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తను కలవాడానికి వెళ్ళినప్పుడు కార్మికులను పోలీసులు అడ్డుకున్న గంటల తరబడి ఎండలో వేచి ఉండి ఎమ్మెల్యే ని కలిసి వినతి పత్రం బుధవారం అందజేశారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, గౌరవ వేతనాలు, గుర్తింపు కార్డులు, యూనిఫాంలు, ప్రమాద బీమా, సౌకర్యాల గురించి వివరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే అల్పాహారం కి కూడా ఎటువంటి మెనూ చార్జీల ప్రతిపాదన బడ్జెట్ విడుదల చేయలేదని, దానివల్ల వంట చేయడం కష్టం అవుతుందని తెలిపారు. ఈవిషయం మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. కౌన్సిల్ నుండి బయటకు వచ్చి వినతి పత్రం తీసుకొని సమస్యలపై అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా సానుకూలంగా స్పందించారని, త్వరలోనే మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచాచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కటారి రాములు, అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, నాయకులు నిరంజన, సురేందర్ రెడ్డి, బాలరాజు, పర్వవ్వ, శిరీష, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఓట్లు కొల్లగొట్టడానికే దళిత బంధు పథకం

బీఎస్పీ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



హుజురాబాద్ ఉప ఎన్నిక సమయంలో దళితులను మభ్యపెట్టి ఓట్లు కొల్లగొట్టడానికే "దళిత బంధు" పథకం ప్రారంభించారని బీఎస్పీ నిజామాబాద్ రూరల్ ఇంచార్జీ కళా శ్రీనివాస్ అన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్. ఇచ్చిన దళిత ముఖ్యమంత్రి, ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి లాంటి హామీలన్నీ నీటి మూటలయ్యాయని అన్నారు. రెండుసంవత్సరాలు అవుతున్నా ఏ గ్రామంలో ఒకటి, రెండుకి మించి యూనిట్లు ఇవ్వలేదని, ఒక్కో గ్రామంలో వందల సంఖ్యలో జీవించే నిరుపేద దళిత కుటుంబాలు ఎన్నో ఉన్న అసలైన అర్హులను ఈ పథకానికి ఎంపికి చేయకుండా అధికార పార్టీ అడుగులకు మడుగులు ఒత్తే వారికి, వారి చెంచాలకు మాత్రమే లబ్ధి చేకూరుస్తుందని విమర్శించారు. లబ్ధి పొందిన వారి నుండి అధికార పార్టీ ఎమ్మెల్యేలు 3 నుండి 4 లక్షల రూపాయలను కమిషన్ తీసుకొని దళిత బంధు పథకాన్ని దుర్వినియోగపరుస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 2021లో ప్రతి గ్రామంలో 10 మంది లబ్ధిదారులను ఎంపిక చేస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నారని వివరించారు. అర్హులైన వారిని దళిత బంధు పథకానికి ఎంపికచేసి ఈ పథకం సక్రమంగా అమలు చేయడానికి ప్రభుత్వ అధికారులకే పూర్తిఅధికారాలు ఇవ్వాలని, లబ్ధిదారులను ఎంపిక చేయడంలో ప్రభుత్వం అధికారులకే పూర్తిబాధ్యతలను ఇస్తూ, లబ్ధిదారు లను ఎంపిక చేయడంలో ఎమ్మెల్యేలకు ఎటువంటి అధికారాలను ఇవ్వకుండా, పక్షపాత వైఖరిని ప్రదర్శించవద్దని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జిల్లాస్థాయి ఖో-ఖో పోటీలకు విజయ్ విద్యార్థులు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

నిజామాబాదు అర్బన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్ ఖో-ఖో టోర్నమెంట్ పోటీల్లో అండర్-14 విభాగంలో విజయ్ హైస్కూల్ బాల బాలికల జట్లు పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాయి. ఇద్దరు బాలికలు, ముగ్గురు బాలురు అండర్-17 విభాగం నుండి ఐదుగురు బాలురు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. స్కూల్ వ్యవస్థాపకులు డాక్టర్ అమృతలత విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

వలస కార్మికులు మా పొట్ట కొడుతున్నారు

నవతెలంగాణ నిజామాబాద్‌సిటీ

గత కొన్ని సంవత్సరాలుగా బీహార్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రల నుండి వచ్చిన కార్మికులు ఇక్కడి కూలీల పొట్టగొడుతున్నారని సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పెంచాల వేణు మేస్త్రి,షేక్ హరీఫ్ మేస్త్రిలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నిజామాబాద్ గృహనిర్మాణ లేబర్ కాంట్రాక్టు కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వలస కార్మికులు తక్కువ ధరకే పనులు చేయడంవల్ల నగర సంఘంలో సభ్యత్వం ఉన్న 650 మంది గుత్తేదారు మేస్త్రిలకు, లేబర్ లకు పనులు లభించక ఇబ్బందులకు గురైతున్నారని అన్నారు. గతంలో



సమావేశంలో మాట్లాడుతున్న కార్మికులు

సారంగాపూర్ హనుమాన్ మందిరంలో జరిగిన సమావేశంలో ఇతర రాష్ట్రాలవారు ఉదయం 8గంటలకు లోకల్ వారు ఉదయం 9 గంటలకు పనులు ప్రారంభించాలని తీర్మానం చేసినట్లు గుర్తు చేశారు. ఈ తీర్మాణాన్ని ఉల్లంగిస్తున్నట్లు తమ వద్ద సమాచారం ఉందని ఇలాగే కొనసాగితే పనులు బంద్ చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్మికులందరు కలిసి మెలిసి పనులు చేసుకోవాలని కోరారు. సమావేశం లో గౌరవ అధ్యక్షులు కల్లడి గంగాధర్, కోశాధికారి ఆర్. రామాంజనేయులు మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
5
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | అక్టోబర్ 05, 2023 | www.navatelangana.com

గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న కిషన్

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి సర్పంచ్ ఆలకుంట అనుమవ్వ కిషన్ టెంకాయ కొట్టి బుధవారం భూమిపూజ నిర్వహించారు. రాంపూర్ నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు ప్రస్తుతం గ్రామపంచాయతీ భవనం లేకపోవడంతో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఎమ్మెల్యేకు గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ హన్మవ్వ కిషన్, ఉపసర్పంచ్ యాదాగౌడ్, కార్యదర్శి నగేష్, మహేష్, నాగరాజు, వార్డ్ సభ్యులు కిషన్, నాగయ్య, పర్సురాం, సొసైటీ డైరెక్టర్ సాయిలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే కేసీఆర్ ధ్యేయం

- ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి


క్రీడా సామాగ్రిని అందజేస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-ధర్పల్లి

ఆరోగ్య తెలంగాణగా రాష్ట్రాన్ని తీర్చి దిద్దడమే కేసీఆర్ ముఖ్య ఉద్దేశమని ఎంపీపీ నల్ల సారిక అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న క్రీడా సామాగ్రిని మండలంలోని 22 గ్రామపంచాయతీల సర్పంచులకు బుధవారం పంపిణి చేశారు. యువతను ప్రోత్సహిస్తూ క్రీడలపై మక్కువ పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడా సామాగ్రిని అందిస్తుందని అన్నారు. వాలీబాల్,టెన్నిస్,క్రికెట్,వ్యాయామమా తదితర క్రీడా సామాగ్రిని అనిందించిందని తెలిపారు. ప్రతి గ్రామానికి 2 కిట్లను అందిచడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మణ్,ఆయా గ్రామాల సర్పంచులు యువకులు పాల్గొన్నారు.

వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ కాలేదు

- కనీస సౌకర్యాలు లేవు
- కాంగ్రెస్ నాయకులు
- ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన

నవతెలంగాణ-ఆర్మూర్

కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి వినయ్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ బృందం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి ఆసుపత్రిలోని రోగులను, స్టాఫ్‌ను, ఆసుపత్రి సూపరిండెంట్ నాగరాజుని కలిసి వివరాలు సేకరించి మీడియాతో మాట్లాడారు. ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రిగా మార్చానని ఎమ్మెల్యే ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు. ఇప్పటి వరకు 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ కాలేదని, కనీస వసతులు లేవని తెలిపారు. 100 పడకల ఆసుపత్రిగా మారితే దానికి



అనుగుణంగా 45 మంది డాక్టర్లు ఉండాలి అని కాని ప్రస్తుతం ఉన్నది 15 మందిఅని అందులో 12 మంది వేరే ఆసుపత్రిల నుండి డిప్యూటేషన్ పై వచ్చిన వారేనని అన్నారు. స్టాఫ్ నర్సులు, నర్సులు కలిసి 60 కి పైగా ఉండాలి అని కాని ఉన్నది 20 మందే అని, ఎక్స్‌రే లేదని, స్కానింగ్ లేదని, ల్యాబ్ అసిస్టెంట్లు, థియేటర్ అసిస్టెంట్లు లేరు అని, బ్లడ్ బ్యాంక్ లేదు అని తెలిపారు. ఫార్మసిస్టులు. వీల్ చైర్లు లేకపోవటం సిగ్గు చేటని అన్నారు. ప్రసూతి సేవలు తప్ప మిగతా ఎటువంటి సేవలు ఆపరేషన్లు జరగటం లేవని, ఎమర్జెన్సీ అయితె నిజామాబాద్‌కు పంపుతున్నారని అన్నారు. కుక్కకాటుకు మందులు లేవని అన్నారు. కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సాయిబాబ గౌడ్, మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, మాజీద్, జిమ్మి రవి, మందుల పోశెట్టి, అబ్దుల్ ఫయీమ్, మీసాల రవి, కర్ధం గంగాధర్, పురుషత్తం, నర్సారెడ్డి, రాజారెడ్డి, గంగాధర్, ఉస్మాన్, బాల కిషన్, మెహబూబ్, పెద్ద పోశెట్టి, పాషా, హబీబ్, వాసీం, ప్రవీణ్, సునీల్, బారి, అలీమ్, బంద ప్రసాద్, అమృత్, భగత్, అభినవ్, భోజందర్, రాజక్, గౌస్, పాల్గొన్నారు..

బాజిరెడ్డిపై అసత్య ఆరోపణలు చేయకు

- ఎంపీపీ కుంచాల విమల రాజు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ, మాజీ ఎమ్మెల్సీ

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పై అసత్య ఆరోపణలు చిన్న పిల్లవాడి మాదిరిగా చేయవద్దని ఎంపీపీ కుంచాల విమల రాజు, మండల ప్రజా ప్రతినిధులు మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డిని హెచ్చరించారు. మండల కేంద్రంలోని బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ 300 కోట్లు సంపాదించాడని, దళిత బంధుకు మూడు లక్షల రూపాయలు కమిషన్ తీసుకున్నాడని చిన్న పిల్లవాడిగా మాట్లాడకూడదని భూపతిరెడ్డిని హెచ్చరించారు. నీవు కూడా ఒక ప్రైవేట్ ఆస్పత్రి పెట్టుకొని డబ్బులు సంపాదించడం లేదా.. మరి బాజిరెడ్డి గోవర్ధన్ రియల్ ఎస్టేట్ ఏదో వ్యాపారం చేస్తూ డబ్బులు సంపాదించడం తప్ప అని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తున్నాయని మూడు నెలల నుంచి నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజలకు చెవిలో పువ్వు పెడుతున్నావని అన్నారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చేసిన పనులే ఎమ్మెల్యేను గెలిపిస్తాయని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం బాజిరెడ్డి గోవర్ధన్ పై ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు భోజన్న, జక్రాన్పల్లి ఎంపీటీసీ రూపాల గంగారెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్, మాజీ ఎంపీపీ మైదం రాజన్న, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బోధన్


పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

బోధన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రెసిడెంట్‌గా ఉన్న పూజరి లింగం బుధవారం బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ ఆయనకు పార్టీ కండువా వేసి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, అశోక్ రెడ్డి, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-రామారెడ్డి

జిల్లాలో కేటీఆర్ పర్యటన సందర్భంగా మండలంలో కాంగ్రెస్, బిజెపి నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు బుధవారం తరలించారు. తరలించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిరెడ్డి మహేందర్‌రెడ్డి, బిజెపి మండలాధ్యక్షులు గడ్డం ప్రసాద్, నాయకులు సాకలి సాయిలు, చింతకుంట కిషన్, బీపేట నర్సింలు తదితరులున్నారు.

ఆశా కార్యకర్తల బిక్షాటన

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలో బుధవారం ఆశకార్యకర్తలు బిక్షాటన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇన్ని రోజులు నిరవధిక సమ్మె చేసిన ప్రభుత్వం స్పందించకపోవడం బాధకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, మామిండ్ల సవిత తదితరులు పాల్గొన్నారు.

ఆలూర్ సొసైటీ ఛైర్మన్‌గా తంబూరి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణఆర్మూర్

ఆలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా తంబూరి శ్రీనివాస్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్న గారి జీవన్ రెడ్డి విచ్చేసి నూతన చైర్మన్‌ను పూలమాల శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ చేపూర్ రాజేశ్వర్, బార్ల సంతోష్ రెడ్డి ,కళ్లెం బోజారెడ్డి ,సొసైటీ సీఈఓ తోర్తి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ హాకీ అకాడమీకి ఎల్లారెడ్డిపల్లి క్రీడాకారులు ఎంపిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

వనపర్తి జిల్లాలోని హాకీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణకు ఎల్లారెడ్డిపల్లి క్రీడాకారులు లవుడ్య అఖిల్, బోధన్ మల్లికార్జున్,లవుడ్య అరవింద్, మంగలి సంజయ్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ బుధవారం తెలిపారు . వీరు ఎంపిక కావడం పట్ల సర్పంచ్ జి నరేష్, ఎంపిటిసి బాపు రావు, ఉపసర్పంచ్ గోల్ల శ్రీనివాస్ యాదవ్, విడీసి సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

కళ్యాణలక్ష్మి చెక్కు కోసం 8 గంటల పాటు ధర్నా

నవతెలంగాణ-భిక్కనూర్

కళ్యాణలక్ష్మీ చెక్కు కోసం 4 నెలల నుండి ఎంఆర్ఓ కార్యాలయం చుట్టూ తిరిటగిన చెక్కులో పేరు తప్పుగా వచ్చిందని మళ్లీ తీసుకొస్తామని చెప్పి ఇంత వరకు ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తున్నారని మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన భీమయ్య రేనవ్వ దంపతులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. తిప్పాపూర్ గ్రామానికి చెందిన భీమయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు తన పెద్ద కూతురు వివాహం జరిగిన సమయంలో కళ్యాణ లక్ష్మీ దరఖాస్తు చేసుకున్న చెక్కు ఇవ్వలేదని, తన రెండో కూతురు వివాహం జరిగి సంవత్సరం అవుతున్న వచ్చిన చెక్కు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలిపారు. జులై 28వ తేదీ నాడు కల్యాణ లక్ష్మి చెక్కు మంజూరు అయ్యిందని రెవెన్యూ అధికారులు తెలపడంతో చెక్కు కోసం ఆర్డీవో కార్యాలయానికి వెళ్తే చెక్కులో పేరు తప్పుగా వచ్చిందని మరో చెక్కు తీసుకొస్తామని చెప్పి నాలుగు నెలలు గడుస్తున్నా ఇవ్వడం లేదని కార్యాలయం చుట్టూ తిరిగి విసిగి చెందిన బాధితులు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముంటదు ధర్నా నిర్వహించారు. సాయంత్రం రెవెన్యూ అధికారులను కార్యాలయం నుండి బయటకు వెళ్లకుండా గదిలో నిర్బంధించి ధర్నాను కొనసాగించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సాయికుమార్, పోలీసులు ధర్నా చోటుకు చేరుకొని బాధితులను సముదాయించే ప్రయత్నం చేసిన స్పష్టమైన హామీ ఇచ్చేవరకు కార్యాలయం నుండి వెళ్ళేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. అనంతరం ఎస్.ఐ ఆర్డీవోకు ఫోన్ ద్వారా బాధితులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లడి వారం రోజులలో చెక్కు అందజేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, లింగారెడ్డి, సిద్దా గౌడ్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

టీయూ హెల్త్ కేర్‌లో కనీసం టాబ్లెట్ లేదు

- అధికారులు చోద్యం చూడడం దారుణం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో హెల్త్ కేర్ లో కనీసం టాబ్లెట్లు లేని దుస్థితి నెలకొని ఉన్న అధికారులు చోద్యం చూడడం దారుణమని ఎన్ఎస్‌యుఐ యూనివర్సిటీ అధ్యక్షులు శ్రీశైలం అన్నారు. బుదవారం యూనివర్సిటీ లోని హెల్త్ కేర్ ను సందర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు హాస్టళ్లను సందర్శించడానికి సమయం లేదా? అని ప్రశ్నించారు. అధికారులు హాస్టల్లను సందర్శించాలని అనేకసార్లు వినతి పత్రాలు అందించిన పాలన యంత్రాంగం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. హాస్టల్లో నాణ్యత గల భోజనాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. 24గంటలు అందుబాటులో ఉండాల్సిన డాక్టర్ సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు ఉండడం విచిత్ర మన్నారు. హెల్త్ కేర్ లో ఒక స్లీపర్ లేరని, నలుగురు సిస్టర్స్ ఉండాల్సి ఉండగా ఇద్దరే ఉన్నారని,

ఒక సెక్యూరిటీ లేరాని , ల్యాబ్ టెక్నీషియన్ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వీరిని తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు . వర్షాకాలంలో కనీసం పారాసిటమాల్ టాబ్లెట్ కూడా లేకపోవడం చూస్తే ప్రభుత్వం తీరు నిమ్మకు నీరెత్తినట్లు ఉందన్నారు. ప్రతి యూనివర్సిటీలో స్పోర్ట్స్ బోర్డ్ కు ప్రత్యేక బడ్జెట్ ఉంటుందని ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల్లో ఏటా దాదాపు 1కోటి, మహాత్మా గాంధీ, పాలమూరు యూనివర్సిటీకు 40 లక్షల వరకు కేటాయిస్తున్నారని తెలిపారు. ఈ నిధులతో క్రీడా మైదానం అభివృద్ధి పరికరాల కొనుగోలు అంతర్ యూనివర్సిటీ పోటీలకు వెళ్లే ప్రతి క్రీడాకారుడికి కిట్లు, రవాణా ఖర్చులు చెల్లిస్తారని వివరించారు. తెలంగాణ యూనివర్సిటీకి క్రీడలకు నిధులు ఇవ్వకపోవడం దురదృష్టకర మన్నారు.ు ఇతర ప్రాంతాల్లో నిర్వహించే టోర్నీలకు వెళ్లే వారికి బడ్జెట్ లేదని చేతులు దులుపుకుంటున్న దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. స్పోర్ట్స్ సర్టిఫికెట్ వస్తే ఉన్నత చదువులు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యం



నిరసన తెలుపుతున్న యూనివర్సిటీ అధ్యక్షులు

ఉంటుందని ఆశతో క్రీడాకారులు సొంతంగా ఖర్చులు భరిస్తూ టోర్నీలకు హాజరవుతున్నారని తెలిపారు. యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనలు చేపడతామని డిమాండ్ హెచ్చరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఎస్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ మహేష్, అభినయ్, కార్యదర్శి రాజేందర్ ,సాగర్ నాయక్, , రాము, విజయ్, మహేష్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు బీఆర్ఎస్ బంధుగ మారింది

- గ్రామాలకు వస్తే తిరగబడండి..తరమండి..

మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

దళిత బంధు పథకం బీఆర్ఎస్ బంధుగా మారిందని గ్రామాలకు వస్తే ప్రజలు తిరగబడాలని తరిమికొట్టాలని మాజీ ఎమ్మెల్సీ, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. బుధవారం ఇందల్ వాయి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018 ఎన్నికల సమయంలో కూడా ప్రజలకు కుల సంఘాలను బుట్టలో వేసుకోవడానికి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రతి గ్రామానికి ప్రొసెడింగ్ కాపీలు అందజేశారని అన్నారు. ఆ కాపీలకు పనులు చేశారా.. లేదా.. ? చార్జిషీట్ విడుదల చేయాలన్నారు. మరోసారి గ్రామాలలో తిరుగుతూ కుల సంఘాల పేరున ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తున్నారని ఎద్దేవాచేశారు. ఎవరిని మోసం చేయడానికి ఈ పత్రాలు అందజేస్తున్నారని ఆయన అన్నారు. ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి గ్రామంలో ఆగ్రహానికి గురైన వందలాదిమంది దళితులు రోడ్డుకు కంచివేసి ఆందోళన చేశారని ఎమ్మెల్యేను అడ్డుకున్నారని తెలిపారు. మహిళలని కూడా చూడకుండా పోలీసులు నెట్టివేయడంతో పరువురికి గాయాలయ్యాయని మహిళల బట్టలు కూడా చినిగిపోయాయని అన్నారు. దళిత బంధు బీసీ


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి

బందులో అర్హులైన వారికి ఇచ్చారో.. లేదో వివరాలతో సహా లిస్టును ప్రజలకు తెలిపారని ఆయన అన్నారు. దోపిడీ దొంగల్లాగా రాత్రి సమయంలో గ్రామాలలో తిరుగుకుంటూ శిలఫలకాలను వేస్తూ శంకుస్థాపనలు చేయడం అవసరమా అని ప్రశ్నించారు. గత 15 ఏళ్లలో ఏమి చేయనివారు ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది అడ్మినిస్ట్రేటివ్, టెక్నికల్ సాంక్షన్ లేకుండానే పత్రాలను అంటగట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని భూపతి రెడ్డి దుయ్యబట్టారు. దళిత బంధులో అర్హులైన వారికి ఇవ్వకుండా బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇవ్వడంతో కోపద్రిక్తులైన దళితులు గ్రామాలకు రాకుండా అడ్డుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయాన పలువురు ఎమ్మెల్యేలకు దళిత బందులో 30శాతం కమిషన్ తీసుకుంటున్నారని పేర్కొన్నాట్టుగానే జరుగుతుందన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్ప రాష్ట్రంగా చేసిన ఘనత టిఆర్ఎస్కే దక్కుతుందని, ఉద్యోగులకు జీతాలు సరైన సమయానికి ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్రం ఉందన్నారు. దళితులకు మూడెకరాల భూమి, నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్, రైతులకు సైతం 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయకుండా ఎనిమిది గంటలే సరఫరా చేస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలో, కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ముందస్తుగా ప్రకటించిన విధంగానే ఆరు గ్యారంటీలను ఆరు నూరైనా ఆరు గ్యారెంటీలను చేసి తీరుతామన్నారు. పలువురు అధికారులు కూడా బీఆర్ఎస్‌కు వంత పాడుతున్నారని జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేసామని ఇచ్చిన హామీ నేటి వరకు అమలు కాలేదని, ఏదో నామ్కే వాస్తే సగం మందికి రుణమాఫీ వచ్చిందని దీనిపై నోరు మెదపడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి చూపెడతామన్నారు. పరీక్షలు రద్దయ్యాయని, నిరుద్యోగులు లక్షల రూపాయల మేర కోచింగ్ తీసుకుని సిద్ధమయ్యారని, ఇప్పుడు వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. సమావేశంలో ఇందల్‌వాయి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, కర్స మోహన్, ఉప సర్పంచ్ బైరయ్య, కుమ్మరి గంగాధర్, నారాయణ, సాయందర్, బాబురావు, వసంతరావు, సోమ్లు నాయక్, మల్లేష్ యాదవ్,యాచారం సాయిలు, వీరేందర్, వెంగల్, గంగారం, గంగ నర్సయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూపతిరెడ్డి దళితుల మధ్య చిచ్చుపెట్టడం మానుకో


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

దళితుల మధ్య చిచ్చు పెట్టడం మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ భూపతి రెడ్డి మానుకోవాలని బీఆర్ఎస్ ఎస్సీ మోర్చ నిజామాబాద్ రూరల్ కన్వీనర్ పాశం కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులు బీఆర్ఎస్ పార్టీలో ఎందరో ఉన్నారని, పార్టీలో ఉన్నంత మాత్రాన దళిత బందుకు వారు అర్హులు కారా అని ప్రశ్నించారు. కొన్నిగ్రామాల్లో దళితబంధు రాలేదని అక్కడ ఉన్న దళితులు వచ్చి ఎమ్మెల్యేకు వివరిస్తే ప్రతినెల దళిత బంధు వస్తుందని ఎలాంటి ఆందోళన చెందవద్దని దళితులను పైకి తేవడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ మంచి పథకాన్ని ప్రవేశపెట్టారని దీంతో దళితులు వ్యాపారాల్లో స్థిర పడతారన్నారు. ఐదేళ్లలో భూపతి రెడ్డికి రూరల్ ప్రజల ఇబ్బందులు గుర్తుకు రాకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎన్నికల సమీపిస్తున్నాయనే నెపంతో దళిత బంధు రాని వారికి మాయ మాటలు చెప్పి ద్వేషం పెంచుతున్నారన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేసే ముందు భూపతి రెడ్డి కొన్ని విషయాలు తెలుసుకుని మాట్లాడాలన్నారు. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గ్రామాల్లో సందర్శించినప్పుడు ప్రతి ఒక్కరి కష్టసుఖాలు తెలుసుకుంటూ శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారని దానిలో రాత్రి అయిందన్నారు. భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న ఏ ఒక్కరోజు ప్రజల బాధలు భూపతిరెడ్డి పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు లేని ప్రేమను ఒలకబోయడం దేనికి సంకేతమన్నారు. నష్టపోయిన పంట పొలాలు, నివాస గహాలను ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సందర్శించి రైతులను బాధితులను వివరాలను తెలుసుకున్నారని కుమార్ వివరించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డిపల్లి సర్పంచ్ జి నరేష్, సినియర్ నాయకులు ముత్తన్న, డైరెక్టర్ నామాల గంగాధర్, బొక్క గంగాధర్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు కిష్టయ్య, సాయి అబ్బయ్య, కాశీరం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్పోర్ట్స్ కిట్స్ అందజేత

నవతెలంగాణ-మోపాల్

మండల పరిషత్ ఆఫీస్ ముందు బుధవారం జడ్పీటీసీ కమల నరేష్, ఎంపీపీ లతా కన్నీరాం ఆధ్వర్యంలో బాజీరెడ్డి జగన్, నుడా చైర్మన్ మరియు ఒలంపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి చేతుల మీద 12 గ్రామాలకు చెందిన యువతకు స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. సందర్భంగా యువతను ఉద్దేశించి బాజీరెడ్డి జగన్ మాట్లాడుతూ.. యువకుల కోసం ప్రతి గ్రామంలో స్పోర్ట్స్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు దానికనుగునంగా క్రీడా పరికరాలను కూడా అందజేయడం జరిగింది. ఒక గ్రామం కాని ఒక మండలం బాగుండాలంటే ఆ యువత చేతుల్లోనే ఉంటుందని అన్నారు.

ఈ సందర్భంగా జెడ్పీటిసి కమల నరేష్ మాట్లాడుతూ బిజెపి కేవలం మతవిద్వేషాలు రెచ్చగొట్టడమే తప్ప యువతను గుర్తించిన దాఖలాలు లేవని అన్నారు. ఇప్పటివరకు యువతకు ఏదైనా పథకం కింద బిజెపి వాళ్ల ఏమైనా అందించారా మీరే ఆలోచించండి అని అన్నారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కోర్వ దేవేందర్, సర్పంచులు ఇందూరు సిద్ధార్థ, ముత్యంరెడ్డి, ప్రకాష్, సాయి రెడ్డి, శ్రవణ్ ,భూషణ్, కెంపు భూమయ్య, రమేష్, ఎంపీడీవో లింగం నాయక్, ఏపీఎం మోహన్, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్, ప్రియాంక వంశీ, భోజన్న తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ జగన్

అందోళన వద్దు.. రుణమాఫీ అందరికీ వస్తుంది

- కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేస్తాం

ఐడిసిఎంఎస్ చైర్మెన్ సాంబార్ మోహన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రైతన్నలు అందోళన వద్దు రుణమాఫీపై ఆందోళన చెందవద్దని. అందరికీ వస్తుందని, వరి కోనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేస్తామని ఐడిసిఎంఎస్, సహకార సొసైటీ చైర్మన్ సాంబార్ మోహన్ అన్నారు. బుదవారం ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి సహకార సొసైటీ మహాజన సభ నిర్వహించారు.రాష్ట్రంలోనే బెస్ట్ సహకార సంఘంగా ఏర్పడటానికి రైతులతో కలిసి పాలకవర్గం కృషి చేస్తుందని, సహకార సొసైటీ లో సూక్ష్మ తరహా రుణాలు ఇప్పటికే అందజేశామని, ఇంక ఎవరైనా ఉంటే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అవసరం ఉన్నా వారు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అసైన్మెంట్ భూములు,ఇతర భూములకు గతంలో రుణలను అందజేశామని, సోసైటి నియమ నిబంధనల మేరకు పట్టాభూములకు మాత్రమే రూణలను అందజేస్తున్నమని, అలా కాకుండా అన్ని భూములకు రూణలను అందజేయడానికి మహాజన సభలో ఏకగ్రీవంగా తీర్మానించారని, వాటిని ఉన్నతాధికారులకు అందజేశామని తెలిపారు. ఎకరానికి 45వేల చొప్పున అందజేస్తామని తెలిపారు. సహకార సొసైటీలో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలు ప్రకటించిన కటాఫ్ తేదీలోగా రైతుల తమ తమ ఖాతాల్లో జమ అవుతాయని ఆందోళన, అధైర్య పడోదన్నారు.గత సీజన్ లో రైతులు పండించిన పంటకు రైస్ మిల్లు లకు తరలించడానికి ఏలాంటి ఇబ్బందులు లేకుండా సమయానికి లారీలను తెప్పించి అందరికంటే ముందు వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని వివరించారు.సోసైటి పరిదిలో గోదంల నిర్మాణం చేపట్టామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సహాయ సహకారాలతో పాత కార్యాలయాన్ని కూల్చి కొత్త కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఇలాంటి ఇబ్బందులు


సమావేశంలో మాట్లాడుతున్న ఐడిసిఎంఎస్ చైర్మన్

ఎదురైన రైతులు నేరుగా చైర్మన్ సంప్రదించాలని సూచించారు.సోసైటి పరిధిలో ఉన్న రైతులు సోసైటికి వచ్చి రుణాలు పొందాలని కోరారు. అంతకు ముందు సహకార సొసైటీ సిఈఓ తేజాగౌడ్ గత ఆరు నేలల వ్యవధిలో సహకార సొసైటీ కి వచ్చిన జామ ఖర్చులను సభా దృష్టికి చదివి వినిపించి అమోదం పొందారు. రైతులు సకాలంలో పంట రుణాలు చెల్లించి వడ్డీ రాయితీ పొందాలని సీఈవో తేజగౌడ్ అన్నారు. సొసైటీ పరిధిలోని రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తున్నమన్నారు. కార్యక్రమంలో సహకార సొసైటీ వైస్ చైర్మన్ రమేష్, డైరెక్టర్లు, పిఎసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.